# జో అచ్యుతానంద

**రచన:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య **రాగం:** నవరోజ్
**తాళం:** ఏక తాళం **క్రియలు:** 4

**పల్లవి:** జో అచ్యుతానంద జోజో ముకుందా |
రావె పరమానంద, రామ గోవిందా ||
జోజో........... జోజో...........

**చరణం-1:** నందునింటనుజేరి నయముమీరంగా |
చంద్రవదనలు నీకు సేవచేయంగా |
నందముగ వారిండ్ల నాడుచుండంగా |
మందలకు దొంగ మా ముద్దురంగా ||
జోజో........... జోజో........... || జో అచ్యుతానంద ||

**చరణం-2:** పాలవారాశిలో పవళించినావు |
బాలుగా మునుల కభయమిచ్చినావు |
మేలుగా వసుదేవుకుదయించినావు |
బాలుడై ఉండి గోపాలుడైనావు ||
జోజో........... జోజో........... || జో అచ్యుతానంద ||

**చరణం-3:** అంగుగా తాళ్ళపాకన్నయ్య చాలా |
శృంగార రచనగా చెప్పెనీ జోల |
సంగతిగ సకల సంపదలు నీవేల |
మంగళము తిరుపట్ల మదనగోపాలా ||
జోజో........... జోజో........... || జో అచ్యుతానంద ||

క్షేత్ర కర్ణాటక శాస్త్రీయ సంగీతం &
కూచిపూడి నృత్య తరగతులు
(ఆన్‌లైన్/ఆఫ్‌లైన్)
అంజలి సుధీర్ బండారి
+919966200544.